క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



చెక్ అందిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: వజ్రపుకొత్తూరు మండలం సీతాపురం బొడ్డపాడు గ్రామానికి చెందిన తమ్మినేని శరవాని కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. శరవాని ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితమయ్యారు. ఈ సందర్భంగా సహాయార్థం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.50 వేలు మంజూరు చేయించి మంగళవారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, సర్పంచ్ తమ్మినేని ఢిల్లీరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

టెక్కలి: చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రాముఖ్యతపై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన కలిగి ఉండాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.నాగేశ్వరరావు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం కళాశాలలో చిరుధాన్యాల ఉత్పత్తి, వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, జి-20 కార్యక్రమాల సమన్వయకర్త ఎస్.భాస్కర్‌బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.3లక్షల విరాళం



నగదు అందజేస్తున్న రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు రోటరీ సంఘం అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు రూ.మూడు లక్షల విరాళం అందజేశారు. రోటరీ ఆధ్వర్యంలో సోంపేట పట్టణంలో వాకింగ్ ట్రాక్, సులభ్ కాంప్లెక్స్, కంచిలి సమీపంలో స్వర్గధామం పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో రోటరీ కోశాధికారి కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు అందజేస్తున్న గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు గోపాల్

పలాస: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. పెదంచల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం వివిధ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ నాయుడు, కొండల రవిబాబు, బడగల శిరీష, నరిసింహమూర్తి, బూరెల రామకృష్ణ, వెంకట్ పట్నాయక్, మాధవ్, జ్యోతి, లతా పాల్గొన్నారు.

స్విమ్మింగ్ విజేతలకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఇచ్ఛాపురం: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పతకాలు సాధించిన ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్, కోచ్ బి.రామారావు మంగళవారం అభినందించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో గోవింద్ బెహరా, సింహాచలం బెహరాలు ప్రతిభ కనబరిచారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలంతా మరింత ఉత్సాహంగా పనిచేయాలని సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, మోహన్, సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే బాటలో పయనిద్దాం



టెక్కలి: పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



నందిగాం: జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పేరాడ తిలక్



కంచిలి: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, లల్లూ

కంచిలి: అంటరానితనం, కులవ్యవస్థలను నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం కంచిలి ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఆవరణలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, నర్తు శివాజీ, ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి, పలికల జయరాం, రంగాల శ్రీను, డొక్కరి నారాయణ పాల్గొన్నారు

టెక్కలి: బడుగు, బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నందిగాం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే అని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మంగళవారం పూలే వర్ధంతి సందర్భంగా నందిగాంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, అక్కురాడ లోకనాథం, బొమ్మాళి గున్నయ్య, శంబాన దాలయ్య, పేరాడ రమేష్, పేరాడ అనిల్ పాల్గొన్నారు.



టెక్కలి: డీఈఈ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏడీ శ్రీనివాసరావు



కంచిలి: జెడ్పీ హైస్కూల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం సీతారాంనాయుడు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ పాపారావు



సోంపేట: పూలేకు నివాళులు అర్పిస్తున్న జాతీయ బీసీ సంఘం నేతలు



కవిటి: పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కవిటి హెచ్‌ఎం బెందాళం మల్లేశ్వరరావు, సిబ్బంది

జగనన్నతోనే సుస్థిర పాలన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుస్థిరత పాలన సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో సచివాలయాల పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.

\- సాక్షి నెట్‌వర్క్




నందిగాం: దేవుపురంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ఫాల్గుణరావు, జడ్యాడ జయరాం, యర్ర చక్రవర్తి



ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్



కవిటి: దీగొనపుట్టుగలో పోస్టర్‌ను విడుదల చేస్తున్న కడియాల ప్రకాష్, జల్లు యుగంధర్



టెక్కలి: లింగాలవలసలో ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త వాణి, ఎంపీపీ సరోజనమ్మ, మాజీ ఎంపీపీ రాఘవరావు



పలాస: బొడ్డపాడులో పథకాలను వివరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కంచిలి: బూరగాంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి



మందస: బహడపల్లిలో లబ్ధిదారుల వివరాలను ప్రదర్శిస్తున్న నాయకులు, ఉద్యోగులు



వజ్రపుకొత్తూరు: అమలపాడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, అధికారులు



సోంపేట: బారువ-2లో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, పార్టీ నాయకులు



కాశీబుగ్గ: పూజారి వీధిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, నాయకులు



సంతబొమ్మాళి: మలగాంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ వసంతరెడ్డి



కోటబొమ్మాళి: చిట్టివలసలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, తదితరులు

క్రీడాకారుల ప్రతిభకు వేదిక 'ఆడుదాం-ఆంధ్రా'



ఇచ్ఛాపురం రూరల్: కార్యదర్శులకు క్రీడా సామగ్రి అందిస్తున్న పిరియా సాయిరాజ్



వజ్రపుకొత్తూరు రూరల్: కిట్లు అందిస్తున్న పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమం చక్కని వేదికని ఇచ్ఛాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ సచివాలయాలకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్ సీపీ పాలనలో క్రీడలకు ఆదరణ లభిస్తోందని సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. గరుడబద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం క్రీడా కిట్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దిలీప్‌కుమార్ సాహు, వైఎస్సార్ సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మహిళా సాధికారతకు పెద్దపీట



గ్యాస్ సిలిండర్, స్టవ్ అందిస్తున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నాయని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మంగళవారం కొళిగాంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా పేద లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్, స్టవ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు సంతోష్ మండలా, నీలాపు సారధిరెడ్డి, గుజ్జు ఢిల్లీరావు, నర్తు వరప్రసాద్, కారంగి త్రినాథ్‌రెడ్డి, దువ్వు వివేకానంద, నర్తు శివాజీ, బతకల మోహన్‌దాస్, నీలాపు ఢిల్లీ, లోపింటి దీనబంధురెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, వలసయ్య, రాంపత్ని చిట్టిబాబు, ఆశి పురుషోత్తమరెడ్డి, నర్తు నారాయణ, ఇసురు యాదవరెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం



మాట్లాడుతున్న సోషల్‌వర్కర్ జనార్దనరావు

మందస: బాల్య వివాహాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సంఘ సేవకుడు ఐ.జనార్దనరావు, ఐసీడీఎస్ సీడీపీఓ కె.వసుంధరాదేవి కోరారు. మందసలోని వైకేపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాల చట్టం, బాలల సమస్యలను ఎలా పరిష్కరించాలో అవగాహన కల్పించారు. గ్రామస్థాయి సర్పంచ్ అధ్యక్షునిగా ఉంటారని, మహిళా సంరక్షణా కార్యదర్శి కన్వీనర్‌గా, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, వీఓ అధ్యక్షులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు,అంగన్‌వాడీ వర్కర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మహిళా వార్డు మెంబర్, యాక్టివ్ గర్ల్, యాక్టివ్‌బోయ్ సభ్యులుగా చేర్చి కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సీహెచ్‌వీ రామలక్ష్మి, బి.మంగమ్మ, జయలక్ష్మి, సిబ్బంది, అవుట్‌రీచ్ వర్కర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాలువ, రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 9వ వార్డులో కీర్తిరాయి చెరువు గట్టు వద్ద సీసీ రోడ్డు పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్ గుజ్జు జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, బి.కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, కౌన్సిలర్లు పిచ్చుకల అజయ్, ఎస్.సింహాచలం, సవర సోమేష్, గౌరీ త్యాడి, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ఏఈ బీర అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల పెంపకం లాభదాయకం



మాట్లాడుతున్న జేడీ కిషోర్‌కుమార్

వజ్రపుకొత్తూరు: పాడి పశువుల పెంపకంతో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పశుసంవర్ధక శాఖ జేడీ ఎం.కిషోర్‌మకుమార్ అన్నారు. పాతటెక్కలిలో సర్పంచ్ తుంగాన సుశీల ఆధ్వర్యంలో పశువుల పెంపకంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్ర పరిధిలో ఉన్న పశుక్లినిక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీడీ వి.జయరాజ్, ఏడీ ఎం.రవికృష్ణ, ఎంపీటీసీ బాలక శ్రీనివాసరావు, గణపతి, గోపాలమిత్ర ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా దీపారాధన



కన్యకాపరమేశ్వరి ఆలయంలో దీపారాధన

కాశీబుగ్గ: కాశీబుగ్గ వైశ్యసంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం రాత్రి కార్తీక దీపారాధన ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై దీపాలు వెలిగించారు. సత్యసాయి మందిరంలో చిన్నారులు కార్తిక దీపారాధన నిర్వహించారు.

సంక్షిప్తంగా..

కరాటే పోటీల్లో ఈదుపురం బాలిక ప్రతిభ



మాధవీశెట్టిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి మాధవి శెట్టి ఈ నెల 24 నుంచి 26 వరకు విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలో సీనియర్ కాటా విభాగంలో బంగారు పతకం, కుమిటే విభాగంలో వెండి పతకాలను సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తమ్మయ్య, ఉపాధ్యాయులు నీలకంఠం, రవి, రాంబాబు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: పలు ఎక్సైజ్ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలను పలాసలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ బుధవారం ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు తహశీల్దార్ బి.అప్పలస్వామి, స్టేషన్ హౌస్ ఆధికారి కె.కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్‌కార్డు, రూ.1000 చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

మందస: బాలిగాం సమీపంలోని ఆదిత్య కళాశాలతో మంగళవారం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, ట్రక్కర్స్ ఇచ్ఛాపురం, గెస్ట్ పలాస ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొంగి ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ పీఓలు సోమేశ్వరరావు, ఎం.రవిశంకర్, ట్రక్కర్స్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.మాధవరావు, పీయూ ప్రాజెక్ట్ గెస్ట్ మేనేజర్ ఎల్.నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గాయత్రీ మహాయజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

కవిటి: రాజపురంలో గాయత్రీ పరివార్ సౌజన్యంతో గ్రామ పంచాయతీ పెద్దల సహకారంతో మంగళవారం గాయత్రీ మహామంత్ర యజ్ఞం వైభవంగా నిర్వహించారు. కవిటి ఉద్దానం ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఈ యాగాన్ని నిర్వహించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ దర్శించుకుని విశేషపూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదవితరణ చేశారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గోకర్ణపురం సర్పంచ్ యారాడి ఆనందరావు తండ్రి ఢిల్లీశ్వరరావు(75) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మంగళవారం పరామర్శించారు.

విద్యార్థులకు అభినందన



మేఘన, సాయికిరణ్‌లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జెడ్పీ హెచ్ స్కూల్ విద్యార్థి ఎ.మేఘన ఈ నెల 21 నుంచి 24 వరకు గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. 9వ తరగతి విద్యార్థి సాయికిరణ్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తాచాటాడు. వీరిని మంగళవారం హెచ్‌ఎం చిన్నంనాయుడు, పీఈటీలు హరినాథ్, గణేష్ అభినందించారు.